తెలుగు డిజిటల్ దినపత్రిక
సిరి
...People Voice | www.siridaily.com
శుక్రవారం, ఫిబ్రవరి 20, 2026 | సంపుటి-2 సంచిక-62 పేజీలు-10
The Largest Readers Local Digital Daily

# చారిత్రక పరిశోకధక నవలలు రావాలి

- తెలంగాణ తరగని చారిత్రక గని
- బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్



4

మెదక్ ప్రతినిధి, ఫిబ్రవరి19(సిరి న్యూస్ ): తెలంగాణ తరగని చారిత్రక గని అని, అనేక చారిత్రక పరిశోకధక నవలలు ఈ ప్రాంతం నుంచి రావాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆకాంక్షించారు. పరిశోధక రచయిత వర్రెల్లి వెంకటేశ్వర్లు రాసిన కొండమల్లు నవలను నమస్తే తెలంగాణ ఎడిటర్ తిగుళ్ల కృష్ణమూర్తితో కలిసి వెంకటేశ్వర్లు ఎర్రవల్లిలోని నివాస గృహంలో కేసీఆర్ కు అందించారు



# అన్నదాతపై పరిహారం వేటు!

3

నేల తల్లిని నమ్ముకున్న అన్నదాతకు అభివృద్ధి పేర వంచనకు గురి చేస్తున్నారు.. భూ సేకరణ పేరుతో భూములను లాక్కొని తూతూ మంత్రంగా పరిహారం పేర దోపిడీకి ప్రభుత్వం, ప్రభుత్వాధికారులు పాల్పడు తున్నారు.. భూ తల్లిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న రైతులకు కన్నీరు మిగిలేలా అధికారుల చర్యలు కనిపి స్తున్నాయి.. 2013 భూ సేకరణ చట్టం అమలు అపహాస్యంగా మారుతోంది.. ఇదేమిటని ప్రశ్నించిన రైతుల గొంతు నొక్కడానికి అధికారులు కుట్రలు పన్నుతున్నారు.. ఈ విషయంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు రైతుల పేర స్వార్థ రాజకీయాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు తప్పా వారికి న్యాయం చేసేలా కనిపించడం లేదు.. రూ.కోట్ల విలువైన భూములను అప్పనంగా నామమాత్రపు ధర చెల్లించి అన్నదాతల కడుపుకొడుతున్నారు.. మెదక్ జిల్లా రామాయంపే టలో జాతీయ రహదారి విస్తరణ పేరుతో సాగుతున్న అన్యాయంపై ★సిరి ప్రత్యేక కథనం..

(డి.జి. శ్రీనివాసశర్మ )
(రామాయంపేట-సిరిన్యూస్)

## భూ సేకరణ చట్టం 2013.. అపహాస్యమేనా !?

- అభివృద్ధి మంత్రమా.. రైతులపై వంచన తంత్రమా?
- రూ.కోట్ల విలువైన భూమికి గవ్వల పరిహారమా?
- రామాయంపేట బైపాస్ బాధితుల కడుపు మంట
- సెక్షన్ 26ను ఖూనీ చేస్తున్న యంత్రాంగం
- అన్యాయాన్ని ప్రశ్నిస్తే అధికారుల బెదిరింపులు





4

# నీటి దొంగలను ఆపేదెవరు!

- కిష్టాపూర్ చెక్ డ్యామ్ లో నీరులేక ఎండిపోతున్న వాగు
- నీటి దొంగలను అదుపు చేయాలని కోరుతున్న రైతులు
- పంటలకు నీరు అందక పంటలు ఎండిపోయే ప్రమాదం
- ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతన్నలు

తూప్రాన్ మండలం కిష్టాపూర్ ప్రాంతంలో హల్దీ వాగు నీటిపైన ఆధారపడి రైతులు వరి పంటలు వ్యవసాయ ఇతర పంటలు సాగు చేస్తున్నారు. అక్రమ ఇసుక వ్యాపారులు రోజు రాత్రి సమయంలో చెక్ డ్యాం నీటిని అక్రమ ఇసుక ఫిల్టర్లు ట్రాక్టర్లలో ఏర్పాట్లు చేసి మోటార్ల ధ్వారా నీటిని ఇసుక కడగడానికి ఉపయోగిం చడంతో వాగులో నిరులేక వ్యసాయ పంటలకు ఇబ్బందిగా మారుతుందని రైతులు ఆవేదన వ్యక్తి చేస్తున్నారు .. రెవెన్యూ పోలీసులు ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి అక్రమ ఇసుక పిలటర్లును నిర్వహించే ఇసుక మాఫియాను రూపుమాపాలని రైతులు కోరుతున్నారు.

-తూప్రాన్, సిరి న్యూస్

# ప్రజా సంక్షేమం కోసం పాటుపడాలి

- జర్నలిస్ట్ నుంచి మున్సిపల్ వైస్ చైర్మన్ వరకు ఎదిగిన నరేష్ గౌడ్
- భవిష్యత్ లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలి
- వైస్ చైర్మన్ గా ఎన్నికైన నరేష్ గౌడ్ కు ఘన సన్మానం

2



# బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్

▪ **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ ప్రతినిధి,పిబ్రవరి19(సిరి న్యూస్)**బంజారాలలో జ్ఞానజ్యోతిని వెలిగించిన గొప్ప ఆధ్యాత్మిక గురువు, ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ అని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.గురువారం మెదక్ జిల్లా కేంద్రంలో మీరా కాలనీ బంజారాలకు కేటాయించిన స్థలం నందు సేవలాల్ మహారాజ్ 287 జయంతి సందర్భంగా సందర్భంగా సేవాలాల్ మహారాజ్ కి ప్రత్యేక పూజలు చేశారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బంజారాల అభివృద్ధి కోసం ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని గుర్తు చేశారు. మెదక్ జిల్లా కేంద్రంలోని మీరా కాలనీలో బంజారాల కోసం కేటాయించిన స్థలాన్ని పరిరక్షించడంలో పటిష్ట చర్యలు తీసుకుంటామనీ ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. బంజారాల సంస్కృతికి ఆధ్యాత్మికతను జోడిస్తూ, దేశమంతా సంచరిస్తూ, హితబోధ చేశారన్నారు. దేశమంతా ఛిన్నాభిన్నంగా ఉన్న బంజారా సమాజాన్ని సేవాలాల్ ఏకం చేశారన్నారు. బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేసిన మహానీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, లంబాడా హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్, బంజారా సంఘం పూజారులు తదితరులు పాల్గొన్నారు. జ్ఞానజ్యోతిని వెలిగించిన గొప్ప ఆధ్యాత్మిక గురువు, ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ అని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.గురువారం మెదక్ జిల్లా కేంద్రంలో దుర్గా మీరా కాలనీ బంజారాలకు కేటాయించిన స్థలం నందు సేవలాల్ మహారాజ్ 287 జయంతి



సందర్భంగా సందర్భంగా సేవాలాల్ మహారాజ్ కి ప్రత్యేక పూజలు చేశారు.. బంజారాల అభివృద్ధి కోసం ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని గుర్తు చేశారు. మెదక్ జిల్లా కేంద్రంలోని మీరా కాలనీలో బంజారాల కోసం కేటాయించిన స్థలాన్ని పరిరక్షించడంలో పటిష్ట చర్యలు తీసుకుంటామనీ ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. బంజారాల సంస్కృతికి ఆధ్యాత్మికతను జోడిస్తూ, దేశమంతా సంచరిస్తూ, హితబోధ చేశారన్నారు. దేశమంతా ఛిన్నాభిన్నంగా ఉన్న బంజారా సమాజాన్ని సేవాలాల్ ఏకం చేశారన్నారు. బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేసిన మహానీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, లంబాడా హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్, బంజారా సంఘం పూజారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కోసం పాటుపడాలి

- **జర్నలిస్ట్ నుంచి మున్సిపల్ వైస్ చైర్మన్ వరకు ఎదిగిన నరేష్ గౌడ్**
- **భవిష్యత్ లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలి**
- **వైస్ చైర్మన్ గా ఎన్నికైన నరేష్ గౌడ్ కు ఘన సన్మానం**





**మెదక్ ప్రతినిధి, పిబ్రవరి19(సిరి న్యూస్)** జర్నలిస్ట్ గా కెరియర్ ప్రారంభించి నిత్యం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకుసాగి వైస్ చైర్మన్ గా ఎన్నికైన నరేష్ గౌడ్ కు మరింత బాధ్యత పెరిగిందని జర్నలిస్ట్ సంఘాల నేతలు అభిప్రాయ పడ్డారు. గురువారం మెదక్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నరేష్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ సంఘాల నేతలు మాట్లాడుతూ 18ఏళ్ల పాటు జర్నలిస్ట్ గా ప్రారంబమైన నరేష్ గౌడ్ నిత్యం ప్రజా సమస్యల పై స్పందిస్తూ ప్రజల ఆదరాభిమానాలు చురగోన్నారని వారు కొనియాడారు. మెదక్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా జర్నలిస్టుల సంక్షేమం కోసం నరేష్ గౌడ్ చేసిన సేవలు ఎనలేనివన్నారు. మొట్టమొదటి గా కౌన్సిలర్ గా ఎన్నికై వైస్ చైర్మన్ అయినా నరేష్ గౌడ్ పై బాధ్యత మరింత పెరిగిందన్నారు. రానున్న రోజుల్లో సైతం నరేష్ గౌడ్ పట్టణ ప్రజలతో పాటు ఇటు జర్నలిస్టుల సంక్షేమానికి కోసం కూడా కృషి చేయాలని కోరారు. అనంతరం సన్మాన గ్రహీత, మున్సిపల్ వైస్ చైర్మన్ నరేష్ గౌడ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి అనునిత్యం కృషి చేస్తానన్నారు. తాను ఏ పదవిలో ఉన్నప్పటికీ జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘాల నేతలు సురేందర్ రెడ్డి శంకర్ దయాల్ చారి, నాగరాజు, గోపాల్ గౌడ్, రియాజ్, కామాటి కీషన్, ప్రకాష్, రాజశేఖర్,కె. రామకృష్ణ, గోపాల్ గౌడ్, లక్ష్మణ్, శ్యామ్, రాము, సంగమేశ్వర్, శ్యాం, లక్ష్మణ్, శ్రీనివాస్, రాఘవులు, శేఖర్ మురళీదర్, లక్ష్మినారాయణ,రామకృష్ణ, యాదగిరి, రహ్మాద్, ఆంజనేయులు, శ్రీహరి, కార్తీక్, లక్ష్మణ్, సుబ్బు, వంశీ, ఉషయ్య లతో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం అందరికీ ఆదర్శ ప్రాయం

## ఎంఎల్ఏ గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు, పిబ్రవరి 19, (సిరి న్యూస్) మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శ ప్రాయమని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శివాజీ మహారాజ్ 396 వ జయంతిని పురస్కరించుకొని.. పటాన్ చెరు మండలం భానూరు గ్రామంలో, ఇంద్రేశం మున్సిపల్ పరిధి లోని ఐనోలు గ్రామాలలో శివాజీ మహారాజ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాజీ తన పరిపాలనలో లౌకిక వాదానికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు. శివాజీ అనుసరించిన పరిపాలన విధానాలు, వ్యక్తిత్వం నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. భవిష్యత్ తరాలకు శివాజీ ఆదర్శాలను అందించాలన్న లక్ష్యంతో నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ గ్రామాలు, పట్టణాల పరిధిలో సొంత నిధులతో విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, శంకర్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, రాజి రెడ్డి, శివాజీ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పాలకవర్గానికి ఘన సన్మానం



**గుమ్మడిదల, ఫిబ్రవరి 19 (సిరి న్యూస్):** గుమ్మడిదల పురపాలక సంఘంలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పురపాలక సంఘంలో నూతనంగా ఎంపికైన మున్సి పల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్యా గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు పద్మ వెంకటరామిరెడ్డి, మాధవిసత్యనారాయణ, ప్రమీల సంజీవరెడ్డి లను పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో సత్కరించా రు. ఈ సంద ర్భంగా నూతన పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ, తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ప్రజ లకు కృతజ్ఞతలు తెలిపారు. గుమ్మడి దల పట్టణ అభి వృద్ధికి కట్టుబడి పనిచేస్తామని, ప్రతి వర్గానికీ సమాన న్యాయం చేస్తూ పారదర్శక పాలన అందిస్తామని హా మీ ఇచ్చారు. పట్టణంలోని మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలు వంటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్య క్షులు కుంటి మల్లేష్, రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి వెంకటరామిరెడ్డి పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, ఆకుల సత్యనారాయణ, నల్తూరి యాదగిరి, ప్రధాన కార్యద ర్శి బక్క సత్యనారాయణ, లక్ష్మయ్య, పెంటయ్య, ఉషన్న రాజు, రవి, సంఘాల నాయకులు, సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# అన్నదాతపై పరిహారం వేటు!

## భూ సేకరణ చట్టం 2013.. అపహాస్యమేనా !?

నేల తల్లిని నమ్ముకున్న అన్నదాతకు అభివృద్ధి పేర వంచనకు గురి చేస్తున్నారు.. భూ సేకరణ పేరుతో భూములను లాక్కొని తూతూ మంత్రంగా పరిహారం పేర దోపిడీకి ప్రభుత్వం, ప్రభుత్వాధికారులు పాల్పడుతున్నారు.. భూ తల్లిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న రైతులకు కన్నీరు మిగిలేలా అధికారుల చర్యలు కనిపిస్తున్నాయి.. 2013 భూ సేకరణ చట్టం అమలు అపహాస్యంగా మారుతోంది.. ఇదేమిటని ప్రశ్నించిన రైతుల గొంతు నొక్కడానికి అధికారులు కుట్రలు పన్నుతున్నారు.. ఈ విషయంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు రైతుల పేర స్వార్థ రాజకీయాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు తప్పా వారికి న్యాయం చేసేలా కనిపించడం లేదు.. రూ.కోట్ల విలువైన భూములను అప్పనంగా నామమాత్రపు ధర చెల్లించి అన్నదాతల కడుపుకొడుతున్నారు.. మెదక్ జిల్లా రామాయంపేటలో జాతీయ రహదారి విస్తరణ పేరుతో సాగుతున్న అన్యాయంపై ★సిరి ప్రత్యేక కథనం..

(డి.జి. శ్రీనివాసశర్మ )
(రామాయంపేట-సిరిన్యూస్)

- అభివృద్ధి మంత్రమా.. రైతులపై వంచన తంత్రమా?
- రూ.కోట్ల విలువైన భూమికి గవ్వల పరిహారమా?
- రామాయంపేట బైపాస్ బాధితుల కడుపు మంట
- సెక్షన్ 26ను ఖూనీ చేస్తున్న యంత్రాంగం
- అన్యాయాన్ని ప్రశ్నిస్తే అధికారుల బెదిరింపులు

అభివృద్ధి ముసుగులో అన్నదాతల నోట్లో మట్టి కొట్టే కార్యక్రమం రామాయంపేటలో యధేచ్ఛగా సాగుతోంది. 765 డిజి జాతీయ రహదారి (ఎన్ హెచ్ 765డిజి) విస్తరణ పేరుతో సాగుతున్న భూ సేకరణ ప్రక్రియ ఒక పక్కా పథకం ప్రకారం రైతుల గొంతు కోసేలా ఉందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దేశ వ్యాప్తంగా భూ బాధితులకు అండగా ఉండాల్సిన '2013 భూసేకరణ చట్టం' ఇక్కడ అధికారుల చేతిలో అపహాస్యమవుతోంది. చట్టం ప్రకారం దక్కాల్సిన కోట్లాది రూపాయల పరిహారాన్ని ఎగ్గొట్టి, నామమాత్రపు సొమ్ముతో రైతులను రోడ్డున పడేసేందుకు రెవెన్యూ యంత్రాంగం 'స్కెచ్' వేసింది.

### బెదిరింపులు.. మానసిక వేధింపులు

న్యాయం అడగాల్సిన రైతులను అధికారులు మానసికంగా కుంగదీస్తున్నారు. "ప్రభుత్వం ఇచ్చేది తీసుకోకపోతే ఆ పైసా కూడా రాదు.. కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుంది" అంటూ పరోక్షంగా బెదిరింపులకు దిగుతున్నారని రైతులు అంటున్నారు. రైతులను ఒప్పించడం కంటే, వారిని భయపెట్టడమే లక్ష్యంగా, రెవెన్యూ అధికారులు పావులు కదుపుతున్నారు. ఇది అభివృద్ధి కోసం చేస్తున్న భూసేకరణా? లేక అధికారుల అండతో జరుగుతున్న భూదందానా? అని బాధితులు భగ్గుమంటున్నారు.

### అన్నదాతల ఆక్రందన.. పాలకుల మౌనం...

తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూమిని కోల్పోతే భవిష్యత్తు ఏంటని రైతులు ప్రశ్నిస్తున్నారు. "మా భూమి పక్కనే కోట్లలో వ్యాపారం జరుగుతుంటే, మాకు మాత్రం కేవలం ఐదు, ఆరు లక్షల ధర నిర్ణయించడం అన్యాయమని రైతులు అంటున్నారు. అధికారులు ఇస్తున్న అరకొర పరిహారంతో కనీసం మళ్ళీ ఎక్కడైనా గుంట భూమి కొనే పరిస్థితి కూడా లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, ఉన్నతాధికారులు స్పందించి న్యాయ పరంగా రావలసిన పరిహారం అందించకపోతే, రామాయంపేట రైతాంగం తిరగబడటం ఖాయంగా కనిపిస్తోంది. కాగితాల్లోని కుట్రలను వీడి, 2013 చట్టం స్ఫూర్తితో ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం పరిహారం అందించాలని, లేనిపక్షంలో, ఈ జాతీయ రహదారి నిర్మాణం రైతుల నిరసన జ్వాలల మధ్య సాగడం అసాధ్యమని బాధిత రైతులు హెచ్చరిస్తున్నారు.





### రూ. 2 కోట్ల భూమికి ఇచ్చేది రూ. 12 లక్షలే

2013 భూసేకరణ చట్టంలోని సెక్షన్ 26 రైతులకు ఒక భరోసా. దీని ప్రకారం సేకరించిన భూమికి ప్రస్తుత మార్కెట్ విలువను ప్రాతిపదికగా తీసుకోవాలి. రామాయంపేట పట్టణ శివారులో ప్రస్తుతం ఎకరం భూమి విలువ రూ. 2 కోట్లకు తక్కువ లేదు. చట్టబద్ధంగా ఈ ధరకు అదనంగా మరో 100% పరిహారం కలిపి రైతులకు చెల్లించాల్సి ఉంది. కానీ, క్షేత్రస్థాయిలో వాస్తవాలను సమాధి చేస్తున్న అధికారులు.. రిజిస్ట్రేషన్' విలువ కూడా పరిగణలోకి తీసుకోకుండా కోట్ల విలువ చేసే భూమిని తీసుకొని, గవ్వల పరిహారంతో తరిమేయాలని చూడటం అధికారుల బరితెగింపుకు పరాకాష్టగా మారింది.





# చారిత్రక పరిశోకధక నవలలు రావాలి

- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

**మెదక్ ప్రతినిధి, పిబ్రవరి19(సిరి న్యూస్ ):** తెలంగాణ తరగని చారిత్రక గని అని, అనేక చారిత్రక పరిశోకధక నవలలు ఈ ప్రాంతం నుంచి రావాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆకాంక్షించారు. పరిశోధక రచయిత వర్దెల్లి వెంకటేశ్వర్లు రాసిన కొండమల్లు నవలను నమస్తే తెలంగాణ ఎడిటర్ తిగుళ్ల కృష్ణమూర్తితో కలిసి వెంకటేశ్వర్లు గురువారం సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని నివాస గృహంలో కేసీఆర్ కు అందించారు. 800 ఏళ్లనాటి పలనాటి సీమ చారిత్రక, చెంచు సామాజిక అంశాలను కొత్త దృష్టితో, మరికొంత పరిశోధనతో రాసిన నవల మూల కథను కేసీఆర్ అడిగి ఆసక్తిగా విన్నారు. నల్లగొండ, నాగర్ కర్నూల్ జిల్లాల నుంచి మొదలై ఆంధ్ర,రాయలసీమ వరకు విస్తరించిన నల్లమల చెంచుల జీవనం సంస్కృతి, ప్రస్తుతం వారి అవసరాలను కేసీఆర్ ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. వీలుచుసుకొని నవల చదువుతానని చెప్పారు. తెలంగాణకు వర్ధమాన సాహిత్యకారుల అవసరం ఉన్నదని కేసీఆర్ అన్నారు. ఈ సందర్భంగా రచయిత వర్దెల్లి వెంకటేశ్వర్లు ను అభినందించారు. భవిష్యత్తుతో తెలంగాణ చారిత్రక అంశాల మీద దృష్టి సారించి నవలా రాయాలని సూచించారు. రాజ ధానిని విస్తరించాలనే ఆకాంక్షతో చెంచు పెంటల మీద బ్రహ్మ నాయుడు సైన్యాలు దండెత్తడం, దెబ్బతిన్న చెంచుల నాయకుడు బయ్యన్న కారుకోడిని పట్టుకొని, దాన్ని కొండమల్లుగా తీర్చిదిద్ది ప్రతీకారం తీర్చుకోవడమనే చారిత్రక, సామాజిక కథతో ఉత్కంఠగా, ఆసక్తిగా సాగే కొండమల్లు నవలను ఇటీవల మాజీ మంత్రి హరీశ్ రావు, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, అల్లం నారాయణ, ప్రముఖ నవలాకారులు బండి నారాయణ స్వామి, అట్టాడ అప్పల నాయుడు తదితరులు ఆవిష్కరించారు.



# రామాయంపేటలో శివాజీకి ఘనంగా నివాళులు

- మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజుకు ఘనంగా సన్మానం



**రామాయంపేట, ఫిబ్రవరి 19(సిరి న్యూస్) రామాయంపేట** మున్సిపాలిటీ పరిధిలో గురువారం నిర్వహించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు చత్రపతి యువసేన ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని పలు ప్రాంతాల్లో శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రామాయంపేట మున్సిపల్ చైర్పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు ను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. జయంతి ఉత్సవాల్లో భాగంగా జరిగిన కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ పోచమ్మల నవనీత గణేష్ తో పాటు పలువురు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు. శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, దేశభక్తి, పరిపాలనా నైపుణ్యం నేటి తరానికి ఆదర్శమని వక్తలు పేర్కొన్నారు. సమాజంలో స్వాభిమానం, స్వాతంత్ర్య భావాలు పెంపొందించడంలో శివాజీ పాత్ర చిరస్మరణీయమని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా గజవాడ లావణ్య మాట్లాడుతూ, శివాజీ చూపిన స్ఫూర్తితో ప్రజాసేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పట్టణాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం మున్సిపాలిటీ కృషి చేస్తోందని తెలిపారు. యువత శివాజీ ఆదర్శాలను ఆచరణలో పెట్టాలని సూచించారు. కార్యక్రమం ముగింపులో శివాజీ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సి లర్లు గజవాడ నాగరాజు. దేవుని రంజిత్. రవి. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చింతల స్వామి, పార్టీ నాయకులు డాకి స్వామీ ,చింతల యాదగిరి. ఎనిశెట్టి అశోక్. బొందుగుల రాజు. తదితరులు పాల్గొన్నారు.



# నీటి దొంగలను ఆపేదెవరు

- కిష్టాపూర్ చెక్ డ్యామ్ లో నీరులేక ఎండిపోతున్న వాగు
- నీటి దొంగలను అదుపు చేయాలని కోరుతున్న రైతులు
- పంటలకు నీరు అందక పంటలు ఎండిపోయే ప్రమాదం
- ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతన్నలు

**తూప్రాన్ ఫిబ్రవరి 19 సిరి న్యూస్ :** తూప్రాన్ మండలం కిష్టాపూర్ ప్రాంతంలో హల్దీ వాగు నీటి పైన ఆధారపడి రైతులు వరి పంటలు వ్యవసాయ ఇతర పంటలు సాగు చేస్తున్నారు అక్రమ ఇసుక వ్యాపారులు రోజు రాత్రి సమయంలో చెక్ డ్యాం నీటిని అక్రమ ఇసుక ఫిల్టర్లు ట్రాక్టర్లలో ఏర్పాట్లు చేసి మోటార్ల ద్వారా నీటిని ఇసుక కడగడానికి ఉపయోగించడంతో వాగు లో నిరులేక వ్యసాయ పంటలకు ఇబ్బందిగా మారుతుందని రైతులు ఆవేదన వ్యక్తి చేస్తున్నారు రెవెన్యూ పోలీసులు ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి అక్రమ ఇసుక పిలటర్లును నిర్వహించే ఇసుక మాఫియాను రూపుమాపాలని అల్ది వాగులో నుండి



నీటితో మట్టిని కడిగి ఇసుక తయారు చేసి అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని రైతులు పంట పొలాలకు వాడాల్సిన నీటిని దౌర్జన్యంగా నీటిని ఇసుక తయారు చేయడానికి వాడడం ద్వారా రైతుల పంట పొలాలకు నీరు లేకుండా పోతుందని రైతులకు న్యాయం జరిగేలా సంబంధిత శాఖల అధికారులు నాయకులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సిద్దిపేట జిల్లా వర్గల్ మండలంలో ప్రారంభమైన మెదక్ జిల్లా తూప్రాన్ మండలం యావపూర్ గ్రామం నుండి హల్దీ వాగు ప్రవహిస్తోంది. తూప్రాన్ మాసాయి పేట వెల్దుర్తి, కొల్చారం మండలాల రైతులు ఈ వాగుపై ఆధారపడి పంటలు సాగు చేస్తున్నారు. రెండు జిల్లాల్లో సుమారు 20 వేల ఎకరాల్లో పంటలు పండిస్తున్నారు. కొండపోచమ్మ సాగర్ నుంచి నీటిని విడుదల చేస్తే హల్దీ వాగు రెండు పంటలకు నీరు అందిస్తుంది. కిష్టాపూర్ శివారులో నీరు లేక ఎండిపోయిన హల్దీ వాగు నీటిని విడుదల చేసి నింపాలని స్థానిక అధికార పార్టీ నాయకులు పట్టించుకోని నీరు విడుదల కు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.





# ఘనంగా మరాఠ యోధుడి జయంతోత్సవాలు



**ఝూరాసంఘంమండలం{సిరిన్యూస్** ఝూరాసంఘం మండలంలో గల కుప్పానగర్, బర్దిపూర్, ఏడాకులపల్లి, కక్కార్వాడ పలు గ్రామాలలో హిందూ హృదయ సామ్రాట్ శ్రీ శ్రీ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ గారి 396వ జన్మదినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు.మరాఠ సామ్రాజ్య స్థాపకుడు షాహజీ భోసలే మరియు తల్లి జిజియా బాయిలకు 1630 ఫిబ్రవరి 19 న కలిగిన సంతానమే శివాజీ భోసలే. శివాజీ మహారాజ్ గారి తల్లి అతనికి పుట్టిన భూమి పైన, ప్రజల పైన ప్రేమ కలిగే విధంగా విద్యా బుద్ధులు నేర్పింది. చిన్నప్పటినుండి భారత రామాయణ బలి చక్రవర్తి గాథలు చెప్పి వీర లక్షణాలు తనలో పెంపొందే విధంగా మరియు ధర్మం పై ప్రేమ కలిగే విధంగా జిజియా బాయి శివాజీ గారిని పెంచింది.

పరమత సహనం, స్త్రీల పట్ల గౌరవం తన తల్లివద్దనే నేర్చుకున్నాడు.యుద్ధభూమిలో తనపేరు వింటేనే శత్రువుల గుండెల్లో గుబులు పుట్టెంతగా పేరు గాంచిన మరాఠ యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్. రణ రంగంలో మాత్రమే కాకుండా పరిపాలనా విధానంలో కూడా శివాజీ భారతదేశ రాజులలో ప్రత్యేకంగా స్థానం సంపాదించాడు తన పాలనలో మంత్రిమండలి, విదేశాంగ విధానం, పటిష్ఠమయిన గూఢచారి వ్యవస్థలను ఏర్పాటు చేసాడు. యుద్ధంలో తాను గెలిచినా రాజ్యాలను మాత్రమే ఆక్రమించుకొనేవాడు, అంతే కానీ వాళ్ల ఆడబిడ్డలను తల్లి సమానులుగా భావించేవాడు.విలాసవంతమైన జీవితం కాకుండా ప్రజల బాగు కోసం అహర్నిశలు పాటుపడే వాడే నిజమైన రాజు అని తెలిసే విధంగా తనను తాను మలుచుకున్నాడు.నిస్వార్థంగా ప్రజలకు సేవచేయడం, తాను చేస్తున్న పనిపట్ల అంకితభావం, మచ్చలేని వ్యక్తిత్వం ఆయన అనుచరులకు, ప్రజలకు ఆదర్శంగా నిలిచాయి. భారతదేశాన్ని ఎందరో రాజులో ఏలినప్పటికీ ఈ లక్షణాలే శివాజీని గొప్పరాజుగా చేసాయి. మారాఠ సైన్యం పేరువింటేనే శత్రువుల వెన్నులో వణుకు పుట్టెంత భయం కలింగించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ గారు 1680 april 3 న రాయఘుడ్ లో తుదిశ్వాస విడిచారు. తన మరణానంతరం మొదటి భార్య అయినా సాయిబాయి కుమారుడు ఛత్రపతి షాంభాజీ మహారాజ్ గారు మారాఠ సామ్రాజ్యన్ని పాలించారు.

# శివాజీ విగ్రహ ఆవిష్కరణ



**సదాశివపేట. ఫిబ్రవరి 19. (సిరి న్యూస్)** సదాశివపేట మండలంలోని నాగ్సాన్ పల్లి గ్రామంలో చత్రపతి శివాజీ 396వ జయంతి పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ కాశిపురం రవికుమార్ గ్రామ యువకులు పెద్దల సమక్షంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు చేతుల మీదుగా చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రఘునందన్ రావు మాట్లాడుతూ చత్రపతి శివాజీ గారి జీవితం గురించి వివరించడం జరిగింది. అదే రకంగా గ్రామంలోని ప్రధాన రహదారి ఇబ్బందికరంగా ఉండడంతో నేషనల్ హైవే నుండి గ్రామం వరకు ప్రధానమంత్రి సడక్ యోజన పథకం కింద రోడ్డు మంజూరు చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. 10 లక్షలతో నూతన డ్రైనేజీ కోసం మంజూరు ఇస్తున్నట్లుగా హామీ ఇవ్వడం జరిగింది.ఎస్టిమేషన్ తీసుకుంటే వెంటనే డబ్బులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. గ్రామ యువకులు పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. గతంలో ఇద్దరు పిల్లలను పెంచి పోషించడానికి ఇబ్బందికరంగా ఉండేది కానీ ఇప్పుడు అలాంటి ఇబ్బందులు ఏమి లేవు. కాబట్టి ప్రతి ఒక్కరు కూడా ముగ్గురు పిల్లల్ని కణాలని ఒక్కరిని దేశం కోసం ధర్మం కోసం పనిచేసే విధంగా చూడాలని తెలిపారు. పాల్గొన్న బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి,జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శులు పోచారం రాములు, ఓదెల మాణిక్యరావు, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కర్ణం ఆదిత్య, మాజీ సర్పంచ్ శేఖర్, గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ డైరెక్టర్ పెద్ద గొల్ల నగేష్, ఉపసర్పంచ్ పాలాడి ప్రశాంత్, గ్రామ వార్డు సభ్యులు రవి, లతా ,సుమిత్ర, మంగమ్మ, నర్సింలు, సుధా, నర్సింలు గౌడ్ , మాజీ ఉప సర్పంచ్, మాజీ వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ



**సదాశివపేట. ఫిబ్రవరి 19. (సిరిన్యూస్)** సదాశివపేట మండలంలోని నిజాంపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గ్రామ సర్పంచ్ జర్నీగల తులసి సత్యనారాయణ చేతుల మీదుగా భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తులసి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామంలో ఏడు మంది లబ్ధిదారులకు కోట సరళ, సాలె పద్మ, కలుపవూరు పద్మ, పొట్టి రాధమ్మ, జంగిలి సుశీల, కె పద్మ, కొత్తగూడ దశరథ్ ల ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసమే పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు నల్లబాలు, మంగలి నర్సమ్మ, కుమ్మరి అనంత కృష్ణ, కొత్తవల్ల శేఖర్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, శ్యామల, గోపాల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శైలేందర్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ ప్రతీక్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శుభకార్యంలో పాల్గొన్న ప్రముఖులు



**రాయికోడ్, ఫిబ్రవరి 19(సిరిన్యూస్):** రాయికోడ్ మండలం మామిడి పల్లి గ్రామంలో గురువారం జరిగిన ఓ శుభకార్యంలో పలువురు ప్రముఖులు, హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గొల్ల శంకర్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. కార్యక్రమం లో సర్పంచ్ షబానా నాజ్ మహబూబ్ పటేల్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పులిమామిడి మమత రాజులకు సన్మానం



**సదాశివపేట. ఫిబ్రవరి 19. (సిరి న్యూస్):** సదాశివపేట పట్టణంలోని చాపలకేరి ముదిరాజ్ సంఘం నాయకులు ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో భారీ విజయం సాధించిన 12 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ పులిమామిడి మమత రాజును కుల బాంధవులందరూ కలిసి శాలువాలతోపూలమాలాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మహాంకాళి ఆలయ కమిటీ అధ్యక్షులు నల్ల సుధాకర్, ప్రధాన కార్యదర్శి నల్ల శంకర్, ముదిరాజ్ సంఘం నాయకులు చింత కుంటవేంకటేశం, నల్ల నర్సింలు, నల్ల కుమార్, మద్దికుంట జనార్ధన్, కప్పల రమేష్, చాపల హన్మంతు, బంటు రవి పాల్గొన్నారు.

### విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ

# ఉన్నత లక్ష్యాలు సాధించాలి



- ఘనంగా శ్రీ గీత భూపాల్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం
- హాజరైన తెలంగాణ మాజీ ప్రొటెం చైర్మన్ భూపాల్ రెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి

**రామచంద్రాపురం(సిరి న్యూస్ 19) :** విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత లక్ష్యాలు సాధించాలని తెలంగాణ మాజీ ప్రొటెం చైర్మన్ భూపాల్ రెడ్డి సూచించారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీలో ఉన్న శ్రీ గీత భూపాల్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 18వ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రతిభా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ మాజీ ప్రొటెం చైర్మన్ భూపాల్ రెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా భూపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత లక్ష్యాలు సాధించాలని సూచించారు. ప్రభుత్వ కళాశాలను ప్రైవేట్ విద్యాసంస్థల స్థాయిలో నిలబెట్టే లక్ష్యంతో మౌలిక వసతులు, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం ప్రీఫైనల్ టాపర్స్, రంగోలి పోటీలు మరియు ఇతర విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథులు బహుమతులు అందజేశారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి, భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్లు పుష్ప నగేష్, తోంట అంజయ్య యాదవ్, రాంచంద్రారెడ్డి నగర్ కాలనీ అధ్యక్షులు వెన్నవరం మల్లారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కుమార్ గౌడ్, వెన్నవరం సంతోష్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, అప్పల భాస్కర్, ఘౌస్ తదితరులు పాల్గొన్నారు. చివరగా విద్యార్థుల ప్రతిభను అభివృద్ధి చేసే కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు

# మంచినీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు

- సర్పంచ్ షబానా నాజ్ మహబూబ్ పటేల్



**రాయికోడ్, ఫిబ్రవరి19 (సిరి న్యూస్):** వేసవిని దృష్టిలో ఉంచుకుని మంచి నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టామని, గ్రామ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ గ్రామభివృద్దె లక్ష్యంగా కృషి చేస్తానని రాయికోడ్ మండలం మామిడి పల్లి గ్రామ సర్పంచ్ షబానా నాజ్ మహబూబ్ పటేల్ తెలిపారు. సర్పంచ్ అధ్యక్షతన బుధవారం గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్బంగా పలువురు గ్రామస్తు లు గ్రామంలో నెలకొన్న సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఆదర్శవంతమైన పరిపాలన అందించడమే తమ లక్ష్యమన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని మంచి నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. పారిశుధ్య నిర్వహణ, తదితర అంశాల సంబంధించి చర్చించారు. ఉప సర్పంచ్ మహ బూబ్ పటేల్, గ్రామ పంచాయతీ కార్యదర్శి బస్వరాజు, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ అల్తాఫ్, వార్డు సభ్యులు. అమ్మెల్ల మాణిక్యం, బేగరి అనుషమ్మ, బేగరి లక్ష్మయ్య, పాకెట్ పుత్లి బీ, అమ్మెల్ల సుకుమారి, రేష్మా బేగం, ఎం.డి అజర్, కత్తెర సతీష్ కుమార్, పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి





**రామచంద్రాపురం(సిరి న్యూస్ 19):** సంగారెడ్డి జిల్లా పరిధిలోని తెల్లాపూర్ ప్రాంతంలో ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన కలకలం రేపింది. తెల్లాపూర్ రైల్వే పట్టాల సమీపంలో యువకుడి మృతదేహాన్ని గమనించిన రైల్వే సిబ్బంది వెంటనే రామచంద్రాపురం పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించగా, భీరంగూడకు చెందిన దత్తాత్రేయ (24)గా గుర్తించారు. మృతుడు సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం చీమలపాడుకు చెందిన విఠల్ కుమారుడు. ఇద్దరు కుమారుల్లో చిన్నవాడైన దత్తాత్రేయ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతున్నాడు. అదనంగా, స్థానికంగా ఉన్న ఓ సిమెంట్ దుకాణంలో ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ భీరంగూడలో కుటుంబంతో కలిసి నివసిస్తున్నట్లు సమాచారం. గురువారం ఉదయం తెల్లాపూర్ రైల్వే ట్రాక్ వద్ద శవంగా కనిపించడంతో స్థానికుల్లో ఆందోళన నెలకొంది. ప్రేమ విఫలం అంశం మరియు కొంతకాలంగా దుర్వ్యసనాలకు అలవాటు పడ్డాడన్న కోణంలో పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే మృతికి గల ఖచ్చితమైన కారణాలు పోస్టుమార్టం నివేదిక అనంతరం వెలుగులోకి రానున్నాయి. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# కంకోల్ శివాజీ జయంతి వేడుకలు



**మునిపల్లి, ఫిబ్రవరి 19 (సిరి న్యూస్) :** ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా కంకోల్ గ్రామంలో ఘనంగా ర్యాలీ నిర్వహించిన అనంతరం ఆయన చిత్రపటానికి పూజ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వీరన్న పటేల్ మాట్లాడుతూ స్వరాజ్య స్థాపకుడిగా ఖ్యాతి పొందిన శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, పరిపాలనా నైపుణ్యాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని దేశసేవ దిశగా ముందుకు సాగాలని ప్రస్తావించారు. కార్యక్రమంలో వీరన్న పటేల్, సంగయ్య స్వామి, విజయ్ కుమార్ స్వామి, టి. ప్రభు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై జయంతి ఉత్సవాలను నిర్వహించారు.

# గిరిజనులకు ఎల్లప్పుడూ ప్రభుత్వం అండ

- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు



**మెదక్ ప్రతినిధి, ఫిబ్రవరి19(సిరి న్యూస్):** గిరిజనులకు, లంబాడాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. మెదక్ పట్టణంలో సేవాలాల్ జయతి కార్యక్రమంలో పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మెదక్ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ.. ఆదివాసీలకు, గిరిజనులకు, లంబాడాలకు ఇందిరమ్మ రాజ్యం లోని ప్రభుత్వం అండగా ఉంటుందని , మెదక్ నియోజకవర్గంలోని తండాల్లోని వివిధ రోడ్ల మరమ్మత్తుల కోసం రూ 8 కోట్లు ఖర్చు చేసి అబివృద్ధి పనులు చేశామన్నారు. మరింతగా గిరిజనుల, లంబడాల అభివృద్ధి కోసం పనిచేస్తామన్నారు. ఈ సందర్బంగా లంబాడా వేషధారణలో విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమాదేవి, మున్సిపల్ చైర్మన్ కనుగుల రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ ,కల్కి మహరాజ్, భిక్షూ మహరాజ్, కౌన్సిలర్ సంధ్య, గిరిజన సంఘం నాయకులు చంద్రం, గోపాల్ నాయక్, కిషన్, దేవుల, హీరాలాల్, అశోక్, శ్రీను నాయక్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# యాజమాన్య పద్ధతులపై అవగాహన



**రాయికోడ్, ఫిబ్రవరి 19(సిరి న్యూస్):** రైతులకు సాగు యాజమాన్య పద్ధతులపై వ్యవసాయ అధికారిని సారిక, సర్పంచ్ చరణ్ లు అల్లాపూర్ రైతులకు గురువారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మండల వ్యవసాయ అధికారిని సారిక మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం యొక్క ముఖ్య ఉద్దేశ్యం, లాభాలను సవివరంగా వివరించారు. జీవామృతం, గణామృతం, పంచగవ్యా, దశపర్ని కషాయం, బయోచార్ యొక్క తయారీ విధానం వాడకంపై శిక్షణ కల్పించారు. జాతీయ ఆహార భద్రత పథకం ద్వారా వచ్చిన శనగ మరియు జొన్న పంటల యొక్క సాగు యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఫాస్పరస్ ఆధారిత బ్యాక్టీరియా, వేప నూనె, ట్రైకోడర్మా విరిడీ, ఎన్.పి.కె యొక్క వాడకం మరియు లాభాలపై అవగాహన, క్రిషి సఖీ లతో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు నిఖిల్, అర్చన, దీపిక, ఆత్మ సిబ్బంది రమేష్, రైతులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి



- సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి
- మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్



**గుమ్మడిదల ఫిబ్రవరి 19 ( సిరి న్యూస్) :** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గుమ్మడిదలలోని కానుకుంట చౌరస్తా వద్దగల చత్రపతి శివాజీ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పూలమాలలు సమర్పించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ భారత చరిత్రలో అపూర్వ స్థానాన్ని సంపాదించిన మహా వీరుడు అని కొనియాడారు. దేశభక్తి, అపార ధైర్యసాహసాలు, అసాధారణ యుద్ధ వ్యూహాలు, సమర్థ పరిపాలనా నైపుణ్యంతో స్వరాజ్య స్థాపనకు శ్రీకారం చుట్టిన మహానేత అని తెలిపారు. పరాయి పాలనలో నలిగిన ప్రజలకు స్వాభిమానం నేర్పి, హిందవి స్వరాజ్య స్థాపన ద్వారా ప్రజాస్వామ్య భావనకు బలమైన పునాదులు వేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రతినిధులు వెంకట్ రామ్ రెడ్డి, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, మంద భాస్కర్ రెడ్డి, సూర్యనారాయణ, జయపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీను, నర్సింలు, బీరప్ప, ఉషన్న రాజు, అనంతరం సర్పంచ్ కొమ్ము శ్రీను, ఉప సర్పంచ్ యాదిరెడ్డి, సాయి రెడ్డి, గుండగళ్ల వెంకటేష్, పార్టీ నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గీతంలో శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**పటాన్ చెరు. ఫిబ్రవరి 19, (సిరి న్యూస్) :** హైదరాబాదు లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గురువారం (ఫిబ్రవరి 19న) ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి సందర్భంగా, ప్రాంగణంలో ఉన్న ఆయన విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. శివాజీ శాశ్వత వారసత్వాన్ని ప్రతిబింబించేలా సాగిన ఈ వేడుకలలో, ఆయనను భారతదేశపు గొప్ప యోధ రాజులు, దార్శనిక పాలకులలో ఒకరిగా గుర్తుచేసుకున్నారు. సైనిక నాయకత్వం మాత్రమే కాకుండా, ఆదర్శప్రాయమైన పరిపాలన, న్యాయం పట్ల నిబద్ధత, అన్ని వర్గాల పట్ల గౌరవానికి కూడా ఆయన ప్రసిద్ధి చెందారని కొనియాడారు. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మతో కలిసి మరాఠా నాయకుడికి పుష్పగుచ్ఛాలు అర్పించారు. వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది కూడా ఈ సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని, శివాజీ మహారాజ్ ధైర్యం, సుపరిపాలన, సామాజిక సామరస్యం యొక్క ఆదర్శాలను పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా, ఒక అధ్యాపకుడు, ఒక భద్రతాధికారి, ఒక విద్యార్థి ప్రతినిధి శివాజీ యొక్క అద్భుత విజయాలు, చారిత్రక సంఘటనలను వివరించారు. ముఖ్యంగా, శివాజీ మహారాజ్ వంశంతో ముడిపడి ఉందని నమ్ముతున్న మరాఠీ కుటుంబానికి చెందిన విద్యార్థి వక్త, ఆయన స్ఫూర్తిదాయకమైన జీవితం, విలువలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. సమకాలీన సమాజంలో శివాజీ మహారాజ్ విలువల ఔచిత్యాన్ని విద్యార్థి లైఫ్ మేనేజర్, ఈ కార్యక్రమ సమన్వయకర్త ఫిజా అహ్మద్ వివరించారు. భారతదేశం అంతటా, అంతకు మించి తరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్న శివాజీ మహారాజ్ రూపొందించిన నాయకత్వం, సమగ్రత, ఐక్యత యొక్క ఆదర్శాలను నిలబెట్టడానికి పునరుద్ధరించిన ప్రతిజ్ఞతో వేడుక ముగిసింది.

# హిందూ జాతి ఆత్మగౌరవ ప్రతీక ఛత్రపతి శివాజీ

- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్



**మెదక్ ప్రతినిధి, ఫిబ్రవరి19(సిరి న్యూస్)** మన భారతదేశ మహారాజు, హిందూ సామ్రాజ్య స్థాపకులు, మొగలు గుండెల్లో భయం పుట్టించిన యోధులు మన హిందూ జాతి ఆత్మ గౌరవ ప్రతీక శ్రీ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజు అని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు కొనియాడారు. చత్రపతి శివాజీ జన్మదినాన్ని పురస్కరించుకొని మెదక్ జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తాలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ మరాఠా ప్రజలలో స్వేచ్ఛా స్ఫూర్తిని రగిలించి, శక్తివంతమైన నౌకాదళాన్ని (భారత నౌకాదళ పితామహుడిగా పిలుస్తారు) అని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమాదేవి,మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్,మాజీ మున్సిపల్ చైర్మన్ తోడుపునూరి చంద్రపాల్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మ్యాడం బాలకృష్ణ, కౌన్సిలర్ మన్సుర్, కాంగ్రెస్ నాయకులు లక్ష్మీనారాయణ గౌడ్, అవారి శేఖర్,ప్రవీణ్ గౌడ్, కృష్ణ, బట్టి సాయి మోహన్, బొల్లారం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ మహారాజ్ అడుగుజాడల్లో యువత నడవాలి

- తూప్రాన్ వైస్ చైర్మన్ సమతా కాశిరెడ్డి



**తూప్రాన్ ఫిబ్రవరి 19 సిరి న్యూస్** తూప్రాన్ మున్సిపల్ పట్టణంలో చత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలను గురువారం రోజు తూప్రాన్ లో ఘనంగా నిర్వహించి నా బిజెపి ఆర్ఎస్ఎస్ నాయకులు హిందూ అభిమానులు భారీగా పాల్గొన్నారు చత్రపతి శివాజీ మహారాజ్ చిన్నతనం నుండి దేశభక్తి కోసం దేశం కోసం పోరాడిన మహనీయుడని ఆయన సేవలను కొనియాడుతూ నర్సాపూర్ చౌరస్తాలోని శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడి నూతనంగా ఏర్పాటు చేసిన ధ్వజాన్ని ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో శివశక్తి యూత్ నిర్వాహకులు పట్టణంలోని మహంకాళి దేవాలయం నుండి నర్సాపూర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు భారీ సంఖ్యలో హిందూ బంధువులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా విగ్రహాల ఊరేగింపు



**మునిపల్లి, ఫిబ్రవరి 19 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని కంకోల్ మొగ్గుదంపల్లి గ్రామంలో స్వామి వార్ల విగ్రహాల ఊరేగింపు భక్తిశ్రద్ధలతో గణపయ్య, శివలింగం, నాగదేవత, భ్రమరాంబ దేవి, నవగ్రహాలు విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి గ్రామ వీధుల గుండా డప్పు వాయిద్యాలు, భక్తి గీతాలు మధ్య ఊరేగింపు ఘనంగా సాగింది. మహిళలు మంగళహారతులు పట్టి యువత శివనామస్మరణతో కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా మార్చారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆ దేవతల ఆశీస్సులు కోరుకున్నారు.

## కానుకుంటలో విద్యార్థుల స్వయం పరిపాలన



**గుమ్మడిదల, ఫిబ్రవరి 19 (సిరి న్యూస్) :**కానుకుంట ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా వంశీ, మండల విద్యాశాఖ అధికారిగా హరీష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా సంజయ్ కుమార్ వ్యవహరించారు. గ్రామ సర్పంచ్ పెంట రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతా భావం పెంపొందించేందుకు దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులు పరిపాలన వ్యవస్థపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అలంకరించేలా కృషి చేయాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రారెడ్డి, ఉపసర్పంచ్ పాషా, పంచాయతీ కార్యదర్శి విజయశాంతి, ఉపాధ్యాయులు రాములు ఆరోగ్య మేరీ, ఉష పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు




**రాయికోడ్, ఫిబ్రవరి 19 (సిరి న్యూస్) :** ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బుధవారం మండల కేంద్రమైన రాయికోడ్ తో పాటు, సింగీతం, ఇందూర్, సహా తదితర గ్రామాల్లో శివాజీ జయంతి యువజన సంఘాల నాయకులు, యువకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ర్యాలీలు నిర్వహించి, శివాజీ విగ్రహాలకు, ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి వేడుకలు జరుపుకున్నారు. సింగీతం గ్రామంలో యూత్ కాంగ్రెస్ తాజా మాజీ అధ్యక్షుడు అవుసలి ప్రభాకర్ వేడుకల్లో పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు



▪ పాల్గొన్న కాంగ్రెస్ ప్రముఖ నాయకులు

**శివంపేట్ ఫిబ్రవరి 19 (సిరి న్యూస్ )** నర్సాపూర్ నియోజకవర్గ మెదక్ జిల్లా శివంపేట్ మండల్ పిల్లుట్ల గ్రామంలో బిజిఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బండారి సంతోష్& గంగాధర్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి మహారాజ్ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి *మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సువాసిని రెడ్డి * మండల పార్టీ నాయకులు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా వారికి పూలమాలతో సత్కరించి ఘన నివాళులు అర్పించడం జరిగింది.. భారతదేశం గర్వించదగ్గ వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ 1630 ఫిబ్రవరి 19 తారీకున వైశాఖ మాసం శుక్లపక్ష తదినాడు పూణే జిల్లాలోని జొన్నారు పట్టణం దగ్గర శివనేరు కోటలో షాహాజీ & జి జి బ్బాయి పుణ్య దంపతులకు జన్మించాడు వీరు మహారాష్ట్రలోని వ్యవసాయం బ్రూస్లీ కులానికి చెందినవారు శివాజీ తల్లి క్షత్రియ వంశానికి చెందిన ఆడపడుచు శివాజీకి ముందు పుట్టిన వారందరూ మృతిచెందగా నాలుగువ సంతానమే శివాజీ తను పూజించే ఆరాధ్య దైవమైన శివయ్య పార్వతి పేరు శివాజీకి పెట్టింది. తన తల్లి అందరిలా కాకుండా చిన్నప్రాయంలోని విద్యాబుద్ధులు మరియు ఉక్కుపాలతో ధైర్య సాహసాలు నేర్పింది. భారతదేశము గర్వించదగ్గ యోధుడిలా స్త్రీల పట్ల గౌరవాన్ని. మొగులాల్ సామ్రాట్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన మహావీరుడు. హిందూ సనాతన ధర్మాన్ని చాటిన మహావీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని వారు ప్రసంగించడం జరిగింది... ఈ కార్యక్రమంలో శివంపేట్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంతం. రాధాకృష్ణ. శ్రీశైలం యాదవ్. సంద్ర సుదర్శన్. మన్నె. రూప్లతండా సర్పంచ్ కిషన్ నాయక్. దడిగ నరేష్. బండారి నాగేష్. బండారి నాగేందర్. కుమ్మరి నాగరాజు పిల్లి నరసింహులు బండారి సాయి కిరణ్. బండారి రాజు. ఆలయ కమిటీ చైర్మన్ పిల్లి శివకుమార్. పార్టీ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

# ఆర్యవైశ్యుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

▪ రామాయంపేట మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా




**రామాయంపేట, ఫిబ్రవరి 19 (సిరి న్యూస్) :** రాష్ట్రంలో ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని రామాయంపేట మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా తెలిపారు. బుధవారం రాత్రి రామాయంపేట పట్టణం లోని ఆర్యవైశ్య భవనంలో ఆర్య వైశ్య సంఘం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం లో ఆమె పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి రాగానే ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వస్తుందని తెలిపారు. అందులో భాగంగా నే అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.. ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో రామాయంపేట మున్సిపాలిటీ నీ నందనవనంగా తీర్చి దిద్దడానికి తాను కృషి చేస్తానని తెలిపారు...రామాయంపేట మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రజలు తనపై పూర్తి నమ్మకం పెట్టుకొని మెజార్టీ సీట్లు రావడానికి కృషి చేశారని లావణ్య తెలిపారు. ప్రజలు తనకు ఇచ్చిన అవకాశాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయకుండా అభివృద్ధికి, పాటుపడుతూ, ప్రజల రుణం తీర్చుకుంటానని తెలిపారు. వారు అందించిన ప్రేమ ఆప్యాయతలు ఎన్నింటికి మరిచిపోలేనని ఆమె తెలిపారు.. కార్యక్రమములో 7వ వార్డు కౌన్సిలర్ గజవాడ నాగరాజు పాల్గొన్నారు.

# పశు వైద్యశిబిరాలు పాడి రైతులకు వరం



**నార్సింగి, ఫిబ్రవరి 19 (సిరి న్యూస్) :** గ్రామాలలో నిర్వహించే పశు వైద్య శిబిరాలు పాడి రైతులకు వరం లాంటి వని మండల పశు వైద్యాధికారి సుధాకర్ దేశ్ముశ్ పేర్కొన్నారు. మండల పరిధి పశు గణాభివృధి సంస్థ పశు వైద్య సంవర్ధక నార్సింగి శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం మండల పరిధి లోని చిన్న తాండా లో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సుధాకర్ మాట్లాడుతూ గర్భ కోశ వ్యాధుల తో పశువుల ఆరోగ్యం క్షిణించి సంతాన ఉత్పత్తి తగ్గుతుందని అన్నారు. పాడి పశువుల లో మినరల్ మిక్సర్ వాడకం తో సమయానికి ఎదకు వస్తాయని అన్నారు. కాలానుగుణంగా సోకే ప్రతి వ్యాధి నివారణకు పశువులకు ముందస్తు టీకాల ను వేయించాలని సూచించారు. గురువారం చిన్న తాండా లో 7 పశువులకు గర్భ నిర్ధారణ పరీక్షలు, 2 గర్భ కోశ వ్యాధి చికిత్స, 10 పశువులకు సాధారణ చికిత్సలు, 18 దూడలకు నట్టల మందు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుశాని ఛత్రియా నాయక్, ఉప సర్పంచ్ మోహన్, ఎల్.ఎస్.ఏ శ్రీనివాస్, గోపాల మిత్ర సూపర్ వైజర్ సత్యనారాయణ, గోపాల మిత్ర ఫజల్, నరహరి, ప్రశాంత్, రాజమణి, ఓఎస్ స్వామి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ వేడుకలు



**పాపన్న పేట,19 ఫిబ్రవరి, (సిరి న్యూస్) :** హైందవ జాతి ఆదర్శమూర్తి, మరాఠా హిందూ పోరాట యోధుడు ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను గురువారం నాడు పాపన్నపేట మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. హిందూ సంఘాల ఆధ్వర్యంలో పాపన్నపేట మండలంలోని కుర్తివాడ, యూసుఫ్ పేట, ఆరె పల్లి, పాపన్నపేట సహా పలు గ్రామాల యువకులు గ్రామాల్లో పురవీధుల గుండా భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. డీజే సప్పుల్లతో పురవీధుల కూడళ్లలో చేసిన విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. శివాజీ భారీ విగ్రహాలకు పూలమాలలు వేశారు. కుర్తివాడలో అన్నదానం నిర్వహించారు.

## శివంపేట్ లో చత్రపతి శివాజీ జయంతి




**శివ్వంపేట ఫిబ్రవరి 19 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ఉత్సాహపూర్వకంగా జరిపారు. కోడకంచి శివప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో శివాజీ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పుష్పమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం , జై శివాజీ నినాదాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసంగించిన యూత్ అసోసియేషన్ నాయకులు, గ్రామ పెద్దలు శివాజీ మహారాజ్ వీరత్వాన్ని, ధైర్యాన్ని కొనియాడుతూ, యువత ఆయన స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో మండలంలోని యువకులు, వివిధ సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొని జయంతిని ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు.

## పట్లోళ్ల మాధవి రెడ్డి అభ్యర్థిత్వం రద్దు చేయండి

▪ ఎన్నికల అధికారికి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఫిర్యాదు

**పటాన్ చెరు, పిబ్రవరి 19, (సిరి న్యూస్) :** తెలంగాణ పీసీసీ అధ్యక్షుడి ఆదేశాల మేరకు ఇస్నాపూర్ మున్సిపాలిటీ 8 వ వార్డ్ కౌన్సిలర్ పట్లోళ్ల మాధవి రెడ్డి పై చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు విప్ ధిక్కరణ చర్యలు తీసుకోని, ఆమె అభర్ధిత్వం రద్దు చేయాలని ఎన్నికల అధికారికి లిఖిత పూర్వకంగా పిర్యాదు చేసినట్లు ఒక పత్రిక ప్రకటనలో ఆమె వివరించారు.


శ్రీమతి తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి
కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షురాలు
పత్రిక ప్రకటన
తేదీ: 19-02-2026
డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్,
సంగారెడ్డి గారికి
ఇటీవల జరిగిన స్థానిక మునిసిపల్ ఎన్నికల్లో ఇస్నాపూర్ మునిసిపాలిటీ ఎన్నికల్లో ...
ఇట్లు,
(టి. నిర్మల గౌడ్)
H.No : 2-6-131 రామ్ నగర్, సంగారెడ్డి టౌన్, ఫోన్: 08455-278355 Cell: 9440606826

## ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

**వెల్దుర్తి, ఫిబ్రవరి 19( సిరి న్యూస్) :** వెల్దుర్తి పట్టణ గ్రామపంచాయతీ కార్యాలయంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని అత్యంత ఘనంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వరాజ్య స్థాపనకు, హిందూ ధర్మ పరిరక్షణకు శివాజీ మహారాజ్ చేసిన త్యాగాలు యుగయుగాల పాటు గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. ఆయన గెరిల్లా యుద్ధ వ్యూహాలు, అపార ధైర్యసాహసాలు యువతకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. న్యాయపాలన, ప్రజాహిత పరిపాలనలో ఆదర్శంగా నిలిచిన శివాజీ మహారాజ్ 17వ శతాబ్దంలో మహారాష్ట్రలో స్వరాజ్యాన్ని స్థాపించి అజేయుడిగా చరిత్రలో నిలిచారు. ప్రతి యువకుడు శివాజీ మహారాజ్ చరిత్రను అధ్యయనం చేసి ఆయన ఆశయాలను ఆచరించాలని పిలుపునిచ్చారు. దేశం, ధర్మం కోసం ఆయన చేసిన త్యాగాలను స్మరించుకుంటూ కార్యక్రమం దేశభక్తి వాతావరణంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సిబ్బంది మరియు శివాజీ యూత్ సభ్యులు పాల్గొన్నారు

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



▪ ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**రామాయంపేట, ఫిబ్రవరి 19 (సిరి న్యూస్) :** రామాయంపేట మండలం అక్కన్నపేట ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహ భరితంగా, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఒక రోజు పాటు ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించి తమ నాయకత్వ ప్రతిభను చాటుకున్నారు. పాఠశాల వాతావరణం ఒక్కరోజు పూర్తిగా మారిపోయింది. డీఈఓగా ఏ నితిన్, ఎంఈఓగా బి సాయి కృష్ణ, హెడ్మాస్టర్ గా ఎం భవిత, బాధ్యతలు చేపట్టి పాఠశాల నిర్వహణను పర్యవేక్షించారు. తరగతుల్లో పాఠాలు బోధిస్తూ తోటి విద్యార్థులను ఆకట్టుకున్నారు. బోధనలో వారు చూపిన నైపుణ్యం, ఆత్మవిశ్వాసం అందరినీ మెప్పించింది. విద్యార్థులు పాఠ్యాంశాలను సృజనాత్మకంగా వివరించడం, తరగతిలో క్రమశిక్షణ పాటించేందుకు చేసిన ప్రయత్నాలు ప్రశంసనీయంగా నిలిచాయి. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతా భావం, సమన్వయ నైపుణ్యాలు పెంపొందించాలనే లక్ష్యంతో పాఠశాల యాజమాన్యం ఈ వేడుకను నిర్వహించింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సావిత్రి. ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి. సాయి చందర్. లు పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అధిరోహించేందుకు ప్రేరణనిస్తాయని వారు పేర్కొన్నారు. స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఆనందోత్సాహాలు నెలకొనగా, "విద్యార్థులే ఉపాధ్యులైన వేళ" ఆ రోజు విద్యార్థుల ప్రతిభ వెలిగిపోయింది.

# సహన ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి

**కొల్చారం ఫిబ్రవరి 19 (సిరి న్యూస్)** మండల కేంద్రమైన కొల్చారం లోని సహన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ విగ్రహ భూమి పూజలో పాల్గొన్నారు కుల్చారం సర్పంచ్ దేవన్న శేఖర్,గ్రామ ప్రజల అద్వర్యం లో జరిగింది. ఈకార్యక్రమంలో సహన సంస్థ వాలింటీర్ భాస్కర్ మాట్లాడుతూ హిందూ హృదయ సామ్రాట్ శివాజీ జయంతి శుభాకాంక్షలు. తెలియచేస్తు భారతదేశ ప్రజలు అన్నింటిలో సుభిక్షంగా ఉండాలి. అని ఏకైక ధైర్య దీరుడు సామ్రాట్ ఛత్రపతి శివాజీ అని తెలియచే శాసారు ఛత్రపతి శివాజీ దేశం కోసం మొగలు పరిపాలన వ్యవస్థపై ఒక హిందువత్వ పరిపాలన విధానాన్నీ సాశించిన హిందూ ధైర్య దీరుడు అని హిందూ శాసనం లో పేరు పొందిన యోధుడు అని అన్నారు. భారత దేశ ప్రజలందరూ హిందూ రాష్ట్రంగా ఏర్పడాలని కళలు కన్న శివాజీ చెప్పిన మాటకు ఈరోజు భారత యూవత కట్టుబడి ఉండి సామ్రాట్ ఛత్రపతి శివాజీ అడుగుజాడల్లో నడువాలని శివాజీ గుండెల్లో గుండె ధైర్యం మన భారత దేశ యువతలో ఉండేలా భగవంతుడు ప్రసాదించాలని కోరుకుంటూ. ఈ కార్యక్రమంలో సహన సంస్థ ప్రతినిధి సత్యనారాయణ సంస్థ వాలంటీర్ భాస్కర్. చంద్ర శేఖర్. కోరంపల్లీ గోపి,సాతెల్లి నరేష్ కొల్చారం మండలం చత్రపతి శివాజీ కమిటీ అధ్యక్షులు దీక్షిత్ సభ్యులు ర్యాలీ తీసి చత్రపతి శివాజీ నినాదాలు చేసి భూమి పూజ చేయడం జరిగింది.



# శ్రీ గురుపీఠం శ్రీ దత్తాత్రేయ స్వామి శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



▪ ట్రస్ట్ చైర్మన్ పెద్దగోని జిన్నారం రమాదేవి శివకుమార్ గౌడ్ పుణ్య దంపతులు

**శివ్వంపేట, ఫిబ్రవరి 19(సిరి న్యూస్):** శివ్వంపేట మండలం గూడూరు లో ఇటీవల నూతనంగా నిర్మించిన శ్రీ దత్తాత్రేయ స్వామి శిరిడి సాయిబాబా ఆలయాల మందిరాలను నిర్మించి భక్త జనులకు దర్శన భాగ్యం కల్పించిన గుడూర్ గ్రామానికి చెందిన శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని రమాదేవి శివకుమార్ గౌడ్, శ్రీ గురు పీఠంలో శ్రీ దత్తాత్రే మహా స్వామి పంచాయతనం మరియు శ్రీ షిరిడి సాయి బాబా దేవాలయంలో గురువారం సందర్భంగా భక్తులకు అభిషేక అర్చనలు,దత్తాత్రేయ స్వామి స్తోత్రం పరణము, దత్తాత్రేయ స్వామి హారతి ఆలయ పూజారులు శక్తి తివారి ఆశు తివారి వచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయనికి వచ్చిన భక్తులకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వచ్చిన భక్తులకు అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పెద్దగౌని స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, రాజ్యంబిక్షపతి యాదవ్, పెద్ద గోని శ్రీనివాస్ గౌడ్, స్థానిక గూడూరు గ్రామ ,కొడకంచి సుదర్శన్ గౌడ్ బిక్షపతి గౌడ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పిఆర్సి వెంటనే ప్రకటించాలి



**పాపన్నపేట, ఫిబ్రవరి 19 (సిరి న్యూస్) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే పీఆర్సీ ప్రకటించాలని తపస్ జిల్లా కోశాధికారి మంగ నర్సింలు డిమాండ్ చేశారు, ఈ మేరకు ఆయన పాపన్నపేటలో విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే పిఆర్సి ఇస్తామని ప్రకటించారని, ఇప్పటికీ కనీస స్పందన లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, వీటితోపాటు ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన ఐదు డీఏలను సైతం విడుదల చేయాలని ఆయన కోరారు, ఈ విషయమై సీఎం తక్షణమే స్పందించి ప్రకటన చేయాలని ఆయన కోరారు . సీఎం స్పందించకపోతే సంఘం పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు.

# కాళ్లకల్ లో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ



**మనోహరాబాద్, ఫిబ్రవరి 19. సిరి న్యూస్.** మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కాళ్ళకల్ లో గురువారం పలు అభివృద్ధి పనులకు గ్రామపంచాయతీ నిధులతో భూమి పూజ నిర్వహించారు. గ్రామంలోని 12వ వార్డులో ఆ వార్డు సభ్యురాలు బంటు కవితా శ్రీశైలం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ నిధులతో ఆ వార్డులోని సిసి రోడ్డు, డ్రైనేజీ, తాగునీరు సరఫరా చేసే పైప్లైన్ నిర్మాణాలకు పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్ ముదిరాజ్, వార్డు సభ్యులు శ్రీనివాస్ గౌడ్, స్వామి, రాజశేఖర్ రెడ్డి, ఇర్ఫాన్, ఆరిఫ్ లతోపాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగాచారి, నాయకులు సత్యనారాయణ, కాళిదాస్, మల్లేష్ యాదవ్, కృష్ణ, సురేష్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ నిర్మాణానికి భూమి పూజ



**కొల్చారం డిసెంబర్ 19 (సిరి న్యూస్)** మండల కేంద్రమైన కొల్చారంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ నిర్మాణం కోసం భూమి పూజ గురువారం నాడు చత్రపతి యువసేన సంఘమిత్ర యువజన సంఘం కొల్చారం గ్రామ అఖిలపక్షాల నాయకుల ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం లాంఛనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా అఖిలపక్షాల నాయకులు మాట్లాడుతూ గతంలో శివాజీ విగ్రహ నిర్మాణానికి అభిమానులు చేయడానికి ప్రయత్నం చేయగా అనివార్య కారణాలవల్ల చేపట్ట లేకపోయారు ప్రస్తుతం యువజన సంఘాల ఆధ్వర్యంలో గ్రామ పెద్దల సహకారంతో దుర్గమ్మ గుడి సమీపంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం నెల కోల్పోయినందుకు భూమి పూజ నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువజన సంఘాలు అఖిలపక్షాల నాయకులు అధికారులు తదితరులు

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.